
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 21 సెప్టెంబరు 2023
5
ఏలూరు



డిసెంబర్ నాటికి వంద పడకల ఆసుపత్రి పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడిలో రూ.22 కోట్లతో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ ఏడాది డిసెంబరు చివర నాటికి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ అధికారులను ఆదేశించారు. చింతలపూడిలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి, అంబేద్కర్, గురుకుల బాలుర సంక్షేమ పాఠశాల నిర్మాణ పనులను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించడంతోపాటు, డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ సతీష్, మున్సిపల్ కమిషనరు నల్లా రాంబాబు, ఇన్‌ఛార్జి తహశీల్దారు షకీలున్నీసా, ఎంపిడిఒ ఎం.మురళీకృష్ణ పాల్గొన్నారు.

వానలు..లేవాయే..!

- వర్షాకాలం పూర్తవుతున్నా లోటు వర్షపాతమే
- ఆగస్టు, సెప్టెంబర్‌లోనూ పడని వర్షాలు
- భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం
- ఎక్కడికక్కడ అడుగంటిన చెరువులు
- పంటలపై రైతుల్లో ఆందోళన
- మెట్టలో రబీకి ఇబ్బందులు తప్పవంటున్న అన్నదాతలు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వర్షాకాలం పూర్తవుతున్నా.. సరైనా వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయసాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వర్షాలు లేక ఇప్పటికే మెట్ట ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసిన పంటలు గట్టెక్కుతాయో లేదో తెలీక రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడులు పెట్టిన రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ప్రభావం రబీలోనూ వెంటాడుతుందని రైతుల్లో గుబులు నెలకొంది. జూన్, జులై, ఆగస్టు సెప్టెంబర్ నాలుగు నెలలు వర్షాకాలం. ఒక్క జులై నెలలో తప్ప మిగిలిన మూడునెలలు జిల్లాలో లోటువర్షపాతమే నమోదైంది. ఆగస్టులో 238.8 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 90.9 మిల్లీ మీటర్ల వర్షం కురవడంతో 62 శాతం లోటు వర్షపాతం ఏర్పడింది. సెప్టెంబర్ నెలలోనైనా వర్షాలు పడతాయని అంతాభావించారు. ఈనెల మొదటి వారంలో వర్షాల వారంగా వాతావరణశాఖ ప్రకటించినప్పటికీ జిల్లాలో సరైనా వర్షాలు కురవలేదు. మరో పదిరోజుల్లో వర్షాకాలం పూర్తి కానుంది. సెప్టెంబర్‌లో ఇప్పటి వరకూ 109.5 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా, 78.2 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. రాబోయే పదిరోజుల్లో కూడా వానలు పడే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో ఈ ఈ ఏడాది వర్షాభావ లోటు తప్పదని తేలిపోయింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రెండు జిల్లాల్లోను దాదాపు 4.50 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు చేపట్టారు. డెల్టాలో కాలువల సాగులో ఉన్న భూములకు ఇబ్బంది లేకపోయినప్పటికీ మెట్ట ప్రాంతంలో రైతులు మాత్రం వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఏలూరు జిల్లాలో గడచిన పదకొండేళ్లనాటికి 91శాతం సాగుభూమిలో మాత్రమే వరినాట్లు పడ్డాయి. దాదాపు 13 వేల ఎకరాల్లో నాట్లు పడలేదు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో నాట్లు పడ్డాయో లేదో అధికారులు వెల్లడించలేదు. చింతలపూడి, ద్వారకాతిరుమల, వంటి అనేక మండలాల్లో వర్షాభావ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడే చెరువులు ఎండిపోవడంతో పశువులకు తాగునీరు సైతం ఇబ్బందికరంగా మారింది. వర్షాభావలోటుతో జిల్లాలో భూగర్భజలాలపై తీవ్రప్రభావం చూపుతుందని రైతులు చెబుతున్నారు. మెట్ట ప్రాంతంలో రబీలో పెద్దఎత్తున రైతులు వివిధ పంటలను సాగుచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే భూగర్భజలాలు తగ్గిపోవడంతో వ్యవసాయ బోర్లు నుంచి నీరు సరిగా రావడంలేదని గగ్గోలు పెడుతున్నారు. రబీ సాగుపై మరింత ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే నెలనుంచి మొక్కజొన్న, పొగాకు వంటి పంటలను రైతులు మెట్ట ప్రాంతంలో పెద్దఎత్తున సాగుచేయనున్నారు. సాగునీరు అవసరం పడుతోంది. బోర్ల నుంచి నీరు సరిగా రాకపోతే పంటలు దెబ్బతింటాయని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. ఎక్కడికక్కడ చెరువులు అడుగంటడంతో ప్రత్యామ్నాయ పరిస్థితులు కూడా కనిపించడం లేదు. ప్రభుత్వం అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళిక రూపొందించి రైతులకు సూచనలు చేస్తుందో లేదో చూడాల్సి ఉంది.

నాణ్యతతో 'జగనన్నకు చెబుదాం' అర్జీలు పరిష్కారం

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - టి.నరసాపురం

జగనన్నకు చెబుదాం(జెకెసి) స్పందన కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువచేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండలస్థాయిలో నిర్వహిస్తుందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాలులో బుధవారం నిర్వహించిన టి.నరసాపురం మండలానికి సంబంధించిన జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో నిర్వహించిన జెకెసి కార్యక్రమానికి ప్రజలనుండి మంచి స్పందన లభించిందని, 153 అర్జీలు అందాయని తెలిపారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అందిన అర్జీలను నాణ్యతతో నిర్ధేశిత కాలపరిమితిలో పరిష్కరించాలన్నారు. మండలంలో అందిన అర్జీల పరిష్కారంలో స్థానిక విఆర్‌ఒలు, పంచాయతీ సెక్రటరీలు, సర్వేయర్లు, పనిపై నిమగ్నమై ఉండాలన్నారు. సమస్య పరిష్కారంలో ఎలాంటి ఆలస్యానికీ తావులేదన్నారు. అందిన అర్జీల పరిష్కారం క్రమపద్ధతిలో ఉండాలని పరిష్కార తీరు తెలిపే ఎండార్స్‌మెంట్‌లో స్పష్టత ఉండాలన్నారు. అక్టోబరు నెల నాటికి అర్జీల పరిష్కారంలో సంతృప్తిస్థాయి పెరిగి జిల్లాస్థాయిలో ఐదో స్థానంలోపు రావడానికి మండల అధికారులు ప్రయత్నించాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ మండలంలో పనిచేసేవారంతా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారంపై కొద్దిపాటి శ్రద్ధ, శ్రమ పెట్టాలన్నారు. అదే విధంగా జిల్లాస్థాయి అధికారులు ప్రతిఅర్జీ వారీగా వ్యక్తిగతంగా త్వరగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారంలో అర్జీదారుడు అసంతృప్తి వ్యక్తం చేసిన వాటిని కేసు వారీగా పరిశీలించి అందుకు సంబంధించిన నివేదికను సోమవారం అందజేయాలన్నారు. సర్వేకు సంబంధించిన అంశాలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కల్టెర్ ప్రసన్న వెంకటేష్, జెసి లావణ్యవేణి

అందిన అర్జీల్లో కొన్ని

టి.నరసాపురం మండలం గండిగూడెం గ్రామానికి చెందిన సోలా యువశ్రీ వికలాంగురాలికి 94 శాతం ఉన్నప్పటికీ ప్రభుత్వం నుండి పెన్షన్ రావడంలేదని సోలా రామలక్ష్మి ఆమె తరపున అర్జీ అందజేశారు. టి.నరసాపురానికి చెందిన పెద్దిన చంద్రశేఖర్‌రావు 22ఎలో పెట్టిన ఆ భూమిని 22ఎ నుండి విడిపించి యథావిధిగా ఉంచాలని కోరుతూ అర్జీ అందజేశారు. అదేవిధంగా చింతలపూడి-టి.నరసాపురం రోడ్డులో గుర్రాజుకుంట వద్ద చెత్త డంపింగ్ నిలిపివేయాలని సామాజిక కార్యకర్త ఎస్‌డి.నాసర్‌పాషా అర్జీ అందజేశారు. టి.నరసాపురానికి చెందిన డి.ఉమామహేశ్వరరావు 22ఎ నుంచి భూమిని తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. టి.నరసాపురానికి చెందిన అనుమోలు సుశీల సొసైటీలో డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ సూర్యనారాయణరెడ్డి, ఆర్‌డిఒ ఝాన్సీరాణి, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జివివి.సత్యనారాయణ, అడిషనల్ ఎస్‌పి భాస్కర్‌రావు, ఎంపిపి దారబోయిన లక్ష్మి, గ్రామ సర్పంచి మోదుగ సునంద, తహశీల్దార్ జెవి.సుబ్బారావు, ఎంపిడిఒ మంగకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలిదిండి

బదిలీ, ఉద్యోగోన్నతుల్లో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలను సరిదిద్ది, వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని డెమోక్రటిక్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను తెలిపారు. ఆ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం స్థానిక కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పిఎఫ్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ పిఆర్‌టియు మండలశాఖ నేతలు జి.పోతురాజు, డివి నాగేశ్వరరావు, మేకా రామారావు, బెనర్జీ, ఇ.దేవానందం, ఎండి సనావుల్లా, బాలాజీ పాల్గొన్నారు.

సాంబశివరావు సేవా దృక్పధం అభినందనీయం

ప్రజాశక్తి - ముసునూరు

సేవాదృక్పదంతో, సేవ చేయాలనే ఉద్దేశ్యంతో 400 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసిన ఘనత తోటకూర సాంబశివరావుకే దక్కుతుందని ఎపి ఆర్‌జెసి మాజీ ప్రధానోపాధ్యాయులు యార్లగడ్డ శ్రీదేవి తెలిపారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు ప్రముఖులు, హోమియోపతి వైద్యులు డివిఆర్ ప్రసాద్, తోటకూర సాంబశివరావు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.

ఎపిజిఎల్ఐ పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - ముదినేపల్లి

యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులకు నూతన ఎపిజిఎల్ఐ పట్టాలు పంపిణీ చేశారు. యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, జిల్లా కార్యదర్శి బేతాళరావు మండలంలోని శ్రీహరిపురం, చినపాలపర్రు గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులకు బాండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏవిధమైన ఎపిజిఎల్ఐ బాండ్లు లేకుండా నూతనంగా పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే పట్టాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు.

విద్యాభివృద్ధికి దాతల సాయం అభినందనీయం

ప్రజాశక్తి - కలిదిండి

విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని కైకలూరు నియోజకవర్గ ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని కోరుకొల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన సాంస్కృతిక కళా వేదికను ఆయన ప్రారంభించారు. దాత వర్రే వెంకట సత్యన్నారాయణ, సత్య నీరజ దంపతులు(యుఎస్ఎ) రూ.9 లక్షల ఆర్థిక సాయంతో కళా వేదికను నిర్మించినట్లు వర్రె వెంకట సత్యన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి చన్నంశెట్టి కృష్ణ తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడను రూ.2 లక్షలతో నిర్మించగా ఎంఎల్ఎ ప్రారంభించారు. కళాశాల వరండాకు ఐరాన్ మెస్‌ను రూ.లక్షా 50 వేలతో చేయించిన దాత ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావును ఎంఎల్ఎ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, సర్పంచి ఎం.మారుతీ ప్రసన్న, వైసిపి మండల అధ్యక్షులు తిరుమాని రమేష్, హెచ్ఎం నామన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

త్వరలో సిఐ కార్యాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - చింతలపూడి

నూతనంగా నిర్మించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం త్వరలో ప్రారంభమవుతుందని జిల్లా అడిషనల్ ఎస్‌పి ఎంజెవి.భాస్కరరావు తెలిపారు. బుధవారం చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ ఎస్‌పి ఎంజెవి భాస్కరరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెలలోనే కార్యాలయ ప్రారంభం ఉండవచ్చన్నారు. సిఐ ఎంవిఎస్ మల్లేశ్వరరావు, అడిషనల్ ఎస్‌పి భాస్కరరావును కార్యాలయ నిర్మాణం పట్ల శ్రద్ధ వహించినందుకు అభినందించారు.

22న 'చేనేత' విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

అఖిలభారత చేనేత కార్మిక సంఘం విస్తృత సమావేశం(కన్వెన్షన్) సెప్టెంబర్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్ఆర్ పేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో ఆదిశేషు మాట్లాడుతూ దేశంలో చేనేత రంగం ఎదుర్కొంటున సమస్యలైన చేనేత రిజర్వేషన్ చట్టం అమలుకై, చేనేతకు మరణశాసనమైన జిఎస్‌టిని రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం చేనేతకు రూ.25 వేల కోట్ల నిధులు కేటాయించాలని తెలిపారు. చేనేతకు ఉపయోగించే ముడి పదార్థాలు, నూలు రంగులు, రసాయనాలు ధరలు తగ్గించాలని, చేనేత కార్మికుని కుటుంబానికి నెలకు రూ.2వేల జీవన భృతి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత కన్వెన్షన్ సమావేశానికి అఖిలభారత చేనేత కార్మిక సంఘం నాయకులు కలిమరియన్, సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

పట్టిసీమ కాలువలో వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని మీర్జాపురం గ్రామానికి చెందిన తాపీకూలి లంకా ప్రకాష్(30) కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం పట్టిసీమ కాలువలోనికి దూకాడు. కుటుంబసభ్యుల సమాచారం మేరకు పోలీసులు, గజ ఈతగాళ్లు కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. వివాహేతర సంబంధంపై భార్య ప్రశ్నించడంతోనే ప్రకాష్ కాలువలోకి దూకినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాలువ సమీపంలో ప్రకాష్ బైకు పడి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి : వ్యకాస

29న జరిగే మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఏలూరు

దళితులపై దాడులు అరికట్టి, సామాజిక న్యాయం పెంపొందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. సామాజిక న్యాయంకై ఈనెల 29న విజయవాడలో జరుగుతున్న మహాధర్నాని జయప్రదం చేయాలని కోరారు. మహాధర్నా వాల్‌పోస్టర్స్‌ను బుధవారం స్థానిక అన్నే భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని నిర్వీర్యం చేయడంతో పాటు, దళితులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, అసలైన దళితులు, పేదలకు ఈ నిధులు అందకపోవడం వలన నేటికీ దళిత అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దళితులపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టడం కోసం తీసుకువచ్చిన అత్యాచార నిరోధక చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. దళిత హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 29న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నామని, దీనికి దళిత సంఘాలు, సామాజిక సంఘాలు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రవి, కెవిపిఎస్ నాయకులు ఇస్సాకు, బాలరాజు, మహిళా నాయకురాలు హైమావతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.సత్యం పాల్గొన్నారు.



మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


కొనసాగిన టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి - జంగారెడ్డి గూడెం

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండలంలోని తాడువాయి గ్రామంలో టిడిపి నిరసన దీక్ష చేపట్టారు. బుధవారం మండల టిడిపి ఆధ్వర్యంలో తాడువాయిలో 8వ రోజు రిలే నిరాహారదీక్షలలో భాగంగా చింతలపూడి నియోజకవర్గం నుంచి భారీగా మహిళలతో నిరసన దీక్ష నిర్వహించారు. ముందుగా టిడిపి మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మహిళలకు పూల మాలలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్ఎ ఘంటా మురళీ రామకృష్ణ, మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన కన్వీనర్ మేక ఈశ్వరయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల శ్రీను, మండల మాజీ ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, మండల మహిళా కమ్మిటీ అధ్యక్షురాలు దండే పద్మ, పట్టణ అధ్యక్షురాలు కోటగిరి ప్రమీల, ప్రగఢం సౌభాగ్యవతి, నల్లంట్ల కాంతారావు పాల్గొన్నారు. జనసేన నాయకులు, వీర మహిళలు, జంగారెడ్డిగూడెం కోర్ట్ నుంచి టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు వచ్చి సంఘీభావం తెలిపారు.



జంగారెడ్డి గూడెంలో దీక్షల్లో మహిళా నేతలు



చింతలపూడిలో అరెస్టుకు నిరసన తెలుపుతున్న నేతలు

చింతలపూడి: టిడిపి అధినేత చంద్రబాబును గవర్నర్ అనుమతి తీసుకోకుండా అక్రమంగా అరెస్టు చేయటం అన్యాయని చింతలపూడి జనసేన మండల అధ్యక్షులు చిదరాల బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐడి రాష్ట్ర ప్రభుత్వం కనుసైగల్లో పనిచేస్తుందని, వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని తెలిపారు. త్వరలో చంద్రబాబు బయటకు వస్తారని, జనసేన, టిడిపి పొత్తు రాష్ట్రంలో సుభిక్షంగా ఉంటుందన్నారు. అనంతరం టిడిపి నాయకులు దారా వీరేంద్ర మాట్లాడుతూ టిడిపి-జనసేన కలయికతో రాష్ట్రంలో రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధి తూము విజయ్ కూమర్, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్: జగన్ మాయమాటలు నమ్మి మోసపోయిన అన్ని వర్గాల వారు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండేటి చంటి తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 8వ రోజు ఏలూరు చేపలతూము సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. బిసి సోదరులు పాల్గొన్న ఈ దీక్షా శిబిరాన్ని టిడిపి ఇన్‌ఛార్జి బండేటి చంటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి, డివిజన్ ఇన్‌ఛార్జి, బిసి నాయకులు పాల్గొన్నారు.

ముసునూరు: చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మండలంలో చేపట్టిన టిడిపి నిరాహార దీక్షలు బుధవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. మండపం సెంటర్ వద్ద రిలే నిరహార దీక్షలో గద్దే రఘుబాబు, కందుల పిచ్చియ్య, మెదరమెట్ల సురేంద్ర, గారపాటి నరసింహారావు, రాపర్ల ప్రతాప్, గద్ధల మోహానరావు, లక్కపాము కాంతారావు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రైతు మృతి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పిడుగుపాటుకు రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పట్టెన్నపాలెంలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు దాసరి నాగేశ్వరరావు(50) తన పొలంలో పశువులను మేపుతున్నాడు. సాయంత్రం సమయంలో పిడుగులు, ఉరుములతో భారీ వర్షం కురిసింది. ఈ తరుణంలో పొలంలో ఉన్న నాగేశ్వరరావుపై పిడుగుపడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. నాగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

ప్రజాశక్తి - ముదినేపల్లి


చిరుగుకోట గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య శిబిరం, సర్వేపై డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి దూలం లక్ష్మీనారాయణ, ఎఎన్ఎంలు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

పంటల బీమాను ప్రయివేటుపరం చేయొద్దు

జిల్లా వ్యవసాయాధికారికి ఎపి రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

2023-24 పంటల బీమాను ప్రయివేటు కంపెనీలకు అప్పగించొద్దని, రాష్ట్ర ప్రభుత్వమే తన బాధ్యతగా పంటల బీమా పథకాన్ని నిర్వహించాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ కోరింది. పంటల బీమాపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ 660ను రద్దు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణకు వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయంలో రైతు సంఘం నాయకులు, రైతులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పంటల బీమాలో ప్రయివేటు బీమా కంపెనీల ప్రవేశం నిలిపివేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా అమలు చేయాలని కోరారు. 2023-24 ఖరీఫ్ సీజన్‌లో పంటల బీమా అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బీమా కంపెనీలతో బిడ్డింగ్ నిర్వహించిందన్నారు. పంటల బీమా విధానం రైతులకు నష్టం చేసేది గాను, బీమా కంపెనీల ప్రయోజనాలకు ఉపయోగపడేదిగా ఉందన్నారు. 2020 నుండి 2023 వరకూ మూడు సంవత్సరాల పంటల బీమా అమలు అనుభవం పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పంటల బీమా అమలు చేసిన 2020-21లో రూ.1700 కోట్లు, 2021-22లో రూ.2,900 కోట్లు రైతులకు పంటల బీమా రూపంలో ప్రయోజనం కలిగిందని చెప్పారు. 2022-23లో బీమా పథకం వల్ల రైతులకు కేవలం రూ.1100 కోట్లు మాత్రమే పరిహారం వచ్చిందని చెప్పారు. ఈ అనుభవం దృష్ట్యా పంటల బీమాలో ఇన్స్యూరెన్స్ కంపెనీల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి లొంగి పంటల బీమా పథకంలో ఇన్స్యూరెన్స్ కంపెనీలను అనుమతించొవద్దన్నారు. ప్రధాన మంత్రి ఫసలీ బీమా పాలసీ ఇన్స్యూరెన్స్ కంపెనీల లాభాల కోసమే తప్ప రైతుల ప్రయోజనం కోసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గండి రాజా, నున్న శేషగిరిరావు పాల్గొన్నారు.



వ్యవసాయాధికారికి వినతిని అందిస్తున్న నాయకులు

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెలివరీ కేసులు నమోదు కాకపోవడానికి గల కారణాలపై కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు, ఎన్నికల ఇఆర్‌ఒలు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మెడికల్ అధికారులు, మండల అధికారులతో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జెసి బి.లావణ్యవేణితో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆరోగ్యశ్రీ ప్రక్రియపై ఆయన సమీక్షిస్తూ కొన్ని మండలాల్లో పిహెచ్‌సిల్లో డెలివరీ కేసులు నమోదు కాకపోవడానికి గల కారణాలను ఆరా తీశారు. దీనిపై వారి నుండి సరైన సమాధానం రాకపోవడంతో వారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పిహెచ్‌సి పరిధిలోని ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్యశ్రీ ద్వారా డెలివరీ కేసులు ప్రభుత్వాసుపత్రుల్లో చేయించడానికి మెడికల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో తరచూ సమీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు చేసేలాగా కృషి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీలో డెలివరీ నమోదుకు సంబంధించిన సాంకేతిక సమస్యలుంటే ఆరోగ్యశ్రీ ట్రస్టుకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ సూర్యనారాయణరెడ్డి, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ శర్మిష్ఠ, డిఇఒ శ్యామ్ సుందర్, వ్యవసాయశాఖ జెడి వై.రామకృష్ణ, డిపిఒ తూతిక విశ్వనాథ్ శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీకి చర్యలు

జెసి బి.లావణ్యవేణి

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజలలో పోషకాహార లోపం తొలగించి, మెరుగైన ఆరోగ్యం కోసం ఫోర్టిఫైడ్ బియ్యంను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బుధవారం పాత్రికేయుల సమావేశంలో జెసి మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యం ప్లాస్టిక్ రైస్ కాదని, అది ఎన్నో పోషక విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్రజలు ఇది గమనించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఎంతోమంది గర్భిణీలు, బాలింతలు, మహిళలు, పిల్లలు పోషకారలోపం, రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గ్రహించిన ప్రభుత్వం వారిలో పోషకాహారలోపం, రక్తహీనత అధిగమించేందుకు పోషకాహార విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతిఒక్కరికి అందిస్తున్నామన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంలో విటమిన్ బి12, ఫోలిక్ ఆసిడ్, ఐరన్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయన్నారు. వీటిని కలిపి కెర్నెల్స్‌గా రూపొందించి, ప్రజలకు పంపిణీ చేసే నాణ్యమైన బియ్యంలో 100 కేజీలకు 1 కేజీ ఫోర్టిఫైడ్ బియ్యం కెర్నెల్స్‌ను కలిపి అందిస్తున్నామన్నారు. వీటిని నీటిలో వేసిన తరువాత కెర్నల్స్ నీటిలో పైకి తేలుతాయన్నారు. ఇందుకుగాను ప్రభుత్వానికి కేజీకి రూ.75 వరకు ఖర్చు అవుతుందన్నారు. అయినప్పటికీ పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజు భార్గవి, ప్రభృతులు పాల్గొన్నారు.

22న ముసునూరు మండలంలో జగనన్నకు చెబుదాం

ఏలూరు: ప్రతీ బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా ముసునూరు మండలంలో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం పది గంటల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ప్రజలు తమ సమస్యలను తెలియజేయొచ్చన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 11 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, తద్వారా తల సేమియా చిన్నారులను ఆదుకోవాలని కోరారు. అనంతరం తలసేమియా చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. బుధవారం తలసేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు 30 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాత నిమ్మగడ్డ సత్యనారాయణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె వర ప్రసాదరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లి ఇన్‌ఛార్జి కార్యదర్శిగా శ్యామ్‌సుందర్

ముదినేపల్లి : ముదినేపల్లి పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా పెయ్యేరు పంచాయతీ కార్యదర్శి యార్లగడ్డ శ్యామ్‌సుందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అలాగే గురజ పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా వడాలి పంచాయతీ కార్యదర్శి జి.రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఈరెండు పంచాయతీల కార్యదర్శులుగా పని చేసిన టివి.సారథి, రమణ ఇఒపిఆర్‌డిలుగా ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్లారు.

మెరుగైన పాల ఉత్పత్తికి సూచనలు

నూజివీడు రూరల్: రామన్నగూడెం గ్రామ పాడి రైతులకు మెరుగైన పాల ఉత్పత్తిపై శ్రీకృష్ణ మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పలు సూచనలు చేశారు. పాడి పథకాల గురించి వివరించారు.

CHANGE OF NAME

I CHALAPAKA VENKATA RAMANA JAMES S/O CHALAPAKA SHESHAYYA (LATE) D.NO 3-1-5, KOVEL STREET, ANDHRA BANK ROAD, NARSAPUR-534275, WG.DT. AP, I HAVE CHANGED MY NAME FROM CHALAPAKA JAMES (OLD NAME) TO CHALAPAKA VENKATA RAMANA JAMES (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME CHALAPAKA VENKATA RAMANA JAMES

ఒరిజినల్ దస్తావేజులు పోయినది

ఏలూరు జిల్లా, ముదినేపల్లి కాపురస్తులు అయిన యార్లగడ్డ వరలక్ష్మి అను నాకు పెయ్యేరు డాక్యుమెంట్ నెం. 738/2023, సర్వే నెం. 215/2F, 215/2G అను డాక్యుమెంట్ నా భర్త బైక్ సీట్ బ్యాగ్‌లో పెట్టుకొని వస్తుండగా దారిలో పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. కావున మా ఈ దస్తావేజులు (ఆస్తి పత్రాలు) దొరికినవారు ఈక్రింది ఫోన్ నెంబర్స్‌కు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

యార్లగడ్డ వరలక్ష్మి
భర్త: నాగార్జున, ముదినేపల్లి
సెల్: 9573712470, 9573749878

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మాధవరం బ్రాంచ్

భీమనాడి శ్రీనివాస్ పేరున దస్తావేజు నెం. 3124/2000 డాక్యుమెంటు కోర్టు నందు దావాలో ఉండి ఉన్నది. తదుపరి దావా అయిపోయిన తరువాత బ్యాంక్ ప్లీడరు గారు ఆ దస్తావేజును కోర్టు నుండి తీసుకొని మా బ్రాంచి నందు వాపసు చేయులోపట పోగొట్టియున్నారు. ఆ డాక్యుమెంటు మా బ్రాంచ్‌నకు అంది యుండలేదు. తదుపరి ఆ ప్లీడరు గారు కాలం చేసినారు. కావున సదరు దస్తావేజు భీమనాడి శ్రీనివాస్ పేరున గల రిజిష్టర్డ్ దస్తావేజు నెఉం. 3124/2000 ఎవరికైనను దొరికిన యెడల యూనియన్ బ్యాంక్, మాధవరం బ్రాంచి నందు వాపసు చేయగల ప్రార్థన.

ఇట్లు
సం/- బ్రాంచి మేనేజరు

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No. 1270 of 2018 in OA No.195 of 2016

IDBI Bank Limited, Danavaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Polisetti Uma Maheswara Rao and others
To
(CDR 2) Sri Kanumuri Kasi Raju, S/o Krishnam Raju, D.No.4-56, Raju Street, Bhimavaram, Akividu Mandal, W.G.Dist.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/195 of 2016 an amount of Rs.1,26,64,472/- (Rupees One Crore Twenty Six Lakhs Sixty Four Thousand Four Hundred Seventy Two Only) with interest @ 12.75% p.a. with yearly rests on the above said amount of from 22/02/2016 till realization and costs has become due against you (Jointly and severally).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 21/09/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal on this date: 27/07/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No. 264 of 2023 in OA No.298 of 2014

IDBI Bank Limited, Rajahmundry Branch, Rajahmundry
Versus
Sri Intl Chiranjeevi & Another
To
(CDR-1) Sri Inti Chiranjeevi, S/o Venkata Rao, D.No. 1-94/1, Prathipadu Village, Pentapadu Mandal, West Godavari District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/298/2014 an amount of Rs.72,91,655/- (Rupees Seventy Two Lakhs Ninety One Thousand Six Hundred Fifty Five Only) along with pendentellite and future interest @ 13.75% p.a. compounded yearly rests w.e.f. 28/05/2014 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 23/11/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal on this date : 03/08/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No.260 of 2023 in OA No.291 of 2014

IDBI Bank Limited, Rajahmundry Branch, Rajahmundry
Versus
Sri Adapa Rama Krishna & Another
To
(CDR-1) Sri Adapa Rama Krishna, S/o A. Bapi Raju, D.No. 1-183/2, Prathipadu Village, Pentapadu Mandal, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/291/2014 an amount of Rs 72,91,416/- (Rupees Seventy Two Lakhs Ninety One Thousand Four Hundred Sixteen Only) along with pendentellite and future interest @ 13.75% p.a. compounded yearly rests w.e.f. 28/05/2014 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 21/09/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal on this date : 03/08/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No.1308 of 2018 in OA No.26 of 2017

IDBI Bank Danavaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Tirumala Ramesh & Others
To
(CDR 4) Sri Kanumuri Kasi Raju, S/o K.Krishnam Raju, D.No.4-56, Raju Street, Bhimavaram, West Godavari District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/26/2017 an amount of Rs.1,00,53,315/- (Rupees One Crore Fifty Three Thousand Three Hundred Fifteen Only) along with pendentellite and future interest @ 13.15% p.a. with yearly rests w.e.f. 30/12/2016 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 21/09/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
